ప్రజాశక్తి

శుక్రవారం 4 అక్టోబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

కలెక్టరేట్‌కు వేలాదిగా తరలివచ్చిన వరద బాధితులు; డిఆర్‌ఓకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నేతలు

మహాగ్రహం

- వరద పరిహారం కోసం డిమాండ్
- కలెక్టరేట్‌కు వేలాదిగా తరలివచ్చిన బాధితులు

ప్రజాశక్తి - విజయవాడ : వేలాది మంది వరద బాధితులతో నగరంలో మహాధర్నా జరిగింది. తమ గోడు వెళ్లబోసుకునేందుకు గురువారం ఉదయం నుండే బాధితులు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. సిపిఎం ఆధ్వర్యాన చేపట్టిన ఈ మహాధర్నాలో వరద సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేయాలని బాధితులు నినదించారు. నష్టానికి అనుగుణంగా సాయం రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్ల కార్డులు ప్రదర్శించారు. ముంపు బారినపడి 33 రోజులైనా తమకు ఇంకా సాయం అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలని నినదించారు. కలెక్టర్ కార్యాలయం రోడ్లన్నీ బాధితులతో కిక్కిరిసి పోయాయి. అనంతరం డిఆర్‌ఓ శ్రీనివాసరావుకు సిపిఎం నేతలు వినతిపత్రం సమర్పించారు. బాధితుల దరఖాస్తులను (మిగతా 2లో)

వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

ఒబో డెబో

- వేలాది వరద బాధితులకు అందని పరిహారం
- అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు
- సవాలక్ష సాంకేతిక సమస్యలు
- తప్పులతడకగా సర్వే

ప్రజాశక్తి - విజయవాడ : వరద బాధితుల పట్ల ప్రభుత్వం పరిహాసమాడుతోంది. తాను ఇస్తానన్న అరకొర పరిహారం కూడా ఇవ్వకుండా బాధితుల జీవితాలతో చెలగాటమాడుతోంది. ప్రభుత్వం చేసిన తప్పిదాలకు తీవ్రంగా నష్టపోయిన బాధితులు సాయం అందక అష్ట కష్టాలు పడాల్సివస్తోంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద నష్టం అంచనాలపై అధికారులు చేసిన హడావుడి, తప్పుల తడకల సర్వేతో వేలాది మంది బాధితులకు పరిహారం అందలేదు. కొందరికి పరిహారం మంజూరైనా సవాలక్ష సాంకేతిక సమస్యలతో చేతిక అందని పరిస్థితి నెలకొంది. ఇందుకు అనేక కారణాలు వెలుగుచూస్తున్నాయి. సర్వే బృందాలకు మెడమీద కత్తి పెట్టినట్లు లక్ష్యం విధించడంతోపాటు క్షేత్ర స్థాయిలో సర్వేకు అవసరమైన తగినంత మంది సిబ్బందిని ప్రభుత్వం కేటాయించకపోవడం ఒక కారణంగా ఉంది. సర్వే విధులు నిర్వహించిన (మిగతా 2లో)

ప్రశాంతంగా టెట్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో గురువారం జరిగిన టెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా తెలిపారు. పెడన మండలం నందమూరి శ్రీ వాసవి ఇనిస్టిట్యూట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయం జరిగిన టెట్‌కు మొత్తం 190 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 152 (80 శాతం) మంది హాజరయ్యారని తెలిపారు. 38 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే మధ్యాన్నం జరిగిన పరీక్షకు 190 మంది హాజరు కావాల్సి ఉండగా, 161 (82 శాతం) మంది హాజరయ్యారని, 29 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి వి.మనోహర్ నాయక్ పరిశీలించారు.

లబోదిబో

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందిలో ఎక్కువ మందికి స్థానిక పరిస్థితులు, ప్రాంతంపై సరైన అవగాహన లేకపోవడం మరోకారణంగా ఉంది. కంప్యూటర్లు, సర్వర్లు సరిగా పని చేయకపోవడం, సర్వే సమయంలో విద్యుత్ సదుపాయం సెల్‌ఫోన్ వెలుతురులోనే డేటాను ఫీడ్ చేయడం, సర్వే త్వరగా పూర్తి అవ్వాలని వత్తిడి పెంచడం... ఇలా నష్టపరిహారంపై బాధితులకు న్యాయం చేయకపోవడంపై అనేక కారణాలు ముందుకు వచ్చాయి. సర్వే తప్పులు తడకలుగా సాగడంతో బాధితులకు న్యాయం జరగలేదు. ముంపునకు గురై నెల రోజులకుపైగా అయినా పైసా రాకపోవడంతో బాధితుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వరదలో నష్టపోయింది ఓ ఎత్తయితే, ఆ తర్వాత పరిహారం కోసం బాధితులు పడుతున్న కష్టాలు మరో ఎత్తు. ముంపు ప్రాంతమైన విజయవాడ వాంబేకాలనీలో పది రోజుల నుంచి అందుబాటులో ఉన్న నెట్ సెంటర్లు బాధితులతో రద్దీగా ఉంటున్నాయి. ఉదయం, సాయంత్రం వాటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమకు పరిహారం వచ్చిందో లేదో తెలుసుకునేందుకు డబ్బులు సమర్పించుకోవాల్సి వస్తోంది. అంతేగాక పనులు మానుకుని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని బాధితులు వాపోతున్నారు. ఒక్క వాంబేకాలనీలోనే సుమారు మూడు వేలకు పైగా గృహాలు బుడమేరు వరద ముంపునకు గురికాగా, సుమారు 500 కుటుంబాలకు కూడా పరిహారం అందని దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో బాధితులు పడుతున్న కష్టాలు వారి మాటల్లోనే...

సర్వేలో వివాహమైన నా చిన్న కుమార్తె పేరు రాశారు : షేక్ పీరు సాహేబ్, గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెంబర్ 458,.ఇ-బ్లాక్, వాంబేకాలనీ, 62వ డివిజన్

అధికారులు చేసిన తప్పిదానికి నేటికీ నష్ట పరిహారం రాలేదు. సర్వే సమయంలో ఇంటి యజమాని అయిన నా పేరు కాకుండా వివాహం అయిన నా చిన్న కుమార్తె షేక్ రేష్మా పేరును అధికారులు నమోదు చేశారు. దీంతో పరిహారం మంజూరైనా నేటికీ చేతికి అందలేదు. బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ నెంబర్ లింక్ కాలేదని ఆపేశారు. దెబ్బతిన్న ద్విచక్రవాహనానికి పరిహారంగా రూ.3 వేలు మాత్రం నా పేరుతోనే మంజూరైంది. వరదలకు నా ఇల్లు మునిగిపోయి ఇంట్లో వస్తువులన్నీ దెబ్బతిన్నాయి.

పరిహారం జాబితాలో నా పేరు లేదు : జె.కళ్యాణ్, గ్రౌండ్ ఫ్లోర్, డి-బ్లాక్, వాంబేకాలనీ

గ్రౌండ్‌ఫ్లోర్లో ఉన్న నా ఇంట్లో మంచం దగ్గర నుంచి వాషింగ్ మిషన్, మోటార్, ఇతర సామాన్లు పూర్తిగా దెబ్బతిని పనికి రాకుండా పోయాయి. ద్విచక్రవాహనం కూడా దెబ్బతిన్నది. బాగు చేయాలంటే నాలుగైదు వేల రూపాయలు అవుతుందంటున్నారు. నాకు కనీసం లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లింది. అయితే ప్రభుత్వం ప్రకటించిన నష్ట పరిహారం లబ్ధిదారుల జాబితాలో నా పేరు లేదు. పది రోజుల నుంచి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అధికారులను అడుగుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు.

బాధిత లబ్ధిదారుల జాబితాలో పేరున్నా డబ్బులు రాలేదు : ఎస్.అప్పన్న, గ్రౌండ్ ఫ్లోర్, ఇ-బ్లాక్, వాంబేకాలనీ

నా ఇంట్లో అన్నీ దెబ్బతిన్నాయి. ఫర్నీచర్ మొత్తం పనికిరాకుండా పోయింది. లక్ష రూపాయలకుపైగా పైగా నష్టపోయా. ప్రభుత్వం విడుదల చేసిన బాధిత లబ్ధిదారుల జాబితాలో నా పేరున్నా చేతికి డబ్బులు రాలేదు. బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ నెంబర్ లింక్ లేదని చెబుతున్నారు. దీంతో రూ.200 ఖర్చు చేసి పోస్టాఫీసులో అకౌంట్ ఓపెన్ చేసినా డబ్బులు పడలేదు. వరదల్లో నాకు జీవనాధారంగా ఉన్న రూ.25 వేలు విలువైన తోపుడు బండి కూడా దెబ్బతిన్నది. దానిని కూడా అధికారులు రాసుకోలేదు. నా కుమారుడి బైక్ పాడైనా అధికారులు రాసుకోలేదు.

రెండేళ్ల మనుమరాలి పేరు నమోదు చేశారు : తులసి, వాంబేకాలనీ

నా పేరు నమోదు చేయకుండా రెండేళ్ల వయసున్న నా మనుమరాలు చారవి పేరును అధికారులు నమోదు చేశారు. నా మనుమరాలి పేరుతో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయరు. దీంతో పరిహారం మంజూరైనా ఫలితం లేకుండా పోయింది. నా భర్త స్కూల్ బస్సు డ్రైవర్‌గా వెళ్తాడు. రూ.41 వేల విలువైన వాషింగ్ మిషన్, ఫ్రిజ్, మోటార్, మంచం మొత్తం దెబ్బతిన్నాయి.

వేరుగా ఉంటున్న నా భర్తల అకౌంట్లో డబ్బులు పడ్డాయి :బి రజనీ, సి బ్లాక్, ఎస్ఎఫ్5, వాంబేకాలనీ

నేను, నా భర్త విడిపోయి రెండేళ్లయింది. వేర్వేరుగా ఉంటున్నాం. వరదకు నా ఇంట్లోని సామాన్లు దెబ్బతిన్నాయి. నాకు రావాల్సిన పరిహారం వేరుగా ఉంటున్న నా భర్త అకౌంట్లో పడ్డాయి.

అటు సిఎం కితాబు...ఇటు వేతనంలో కోతలు

మున్సిపల్ కార్మికుల పొట్టకొట్టిన విఎంసి అధికారులు

ప్రజాశక్తి - విజయవాడ : వరదలో నిండా మునిగిన మున్సిపల్ కార్మికులకు వేతనాలలో అధికారులు భారీ కోత విధించారు. ఇళ్ళు మునిగి విధులకు రాలేని కార్మికుల వేతనాల్లో విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు కోత పెట్టారు. మచిలీపట్నంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్య కార్మికులను స్వచ్ఛ సైనికులుగా అభివర్ణించారు. తనకంటే మున్సిపల్ కార్మికులు బాగా పనిచేశారని, అంటు వ్యాధులు ప్రబలకుండా చూశారని కితాబులిచ్చారు. బాధిత కార్మికులకు జీతంతో కూడిన సెలవుగా ప్రకటించాలని మున్సిపల్ మంత్రి పి.నారాయణ, ఇతర అధికారులను సిఐటియు నేతలు కోరారు. కార్మికులకు పూర్తి వేతనం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కానీ సిఎం కితాబిచ్చి రోజు కూడా గడవక ముందే మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ అధికారులు... కార్మికుల పొట్టకొట్టారు. తమ ఇళ్లు మునిగినా వరదల్లో సైతం విధులు నిర్వహించిన మున్సిపల్ కార్మికుల పట్ల అధికారులు అమానుషంగా వ్యవహరించారు. విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న వేలాదిమంది మున్సిపల్ పారిశుధ్య, ఇతర విభాగాల కార్మికులు బుడమేరు, కృష్ణానది వరదలతో నిండా మునిగిపోయారు. రోజుల తరబడి ఇళ్లలోంచి బయటకు రాగలిగిన పరిస్థితి లేదు. సర్వస్వం కోల్పోయారు. అనేకమంది జ్వరాలు, జబ్బుల పాలయ్యారు. అటువంటి సందర్భంలో మున్సిపల్ అధికారులు... కార్మికులు విధులకు రాలేదనే పేరుతో వారిని సస్పెండ్ చేస్తూ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో వరదలో సైతం తమ కుటుంబ సభ్యులను వదిలేసి కార్మికులు విధులలో చేరారు. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతిరోజూ 12 గంటలపాటు అవిశ్రాంతంగా పనిచేస్తూనే ఉన్నారు. కానీ సెప్టెంబర్ వేతనాల్లో వారికి భారీ కోత విధించారు. ఇఎస్ఐ, పిఎఫ్ మినహాయించి రూ.18 వేలు వేతనం రావాల్సిన పారిశుధ్య, ఇతర కార్మికులకు రూ.10 వేల నుండి రూ.12 కోతపెట్టారు. కార్మికులకు ఐదారువేల రూపాయల మాత్రమే జమ చేశారు. అజిత్ సింగ్ నగర్, రాజరాజేశ్వరి పేట తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కార్మికులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, కార్పొరేషన్లో పార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు కలుసుకుని వారి సమస్యలు తెలుసుకున్నారు.

మహాగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, పశ్చిమ, సెంట్రల్ సిటీ కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణ మాట్లాడారు. సిపిఎం నేతలు కె.దుర్గారావు, పి.కృష్ణ, టి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 1151/2023
in
I.A. 537/2019
in
O.S. 337/2019

కొప్పరపు వెంకటేశ్వర్లు ..పిటిషనరు/వాది
వర్సస్
1) సముద్రపు ప్రభాకర్ (చనిపోతే) ఆయన వారసులు ఉంద్రు ప్రమీలాదేవి వగైరాలు
.. రెస్పాండెంట్లు / LRs of late 1st Defendant Proposed 3 to 6 Defendants
2) రవ్వా రాజ్యలక్ష్మి ..2వ ప్రతివాది

To
R3/D3: ఉంద్రు ప్రమీలా దేవి
భర్త లేట్ సముద్రపు ప్రభాకర్
R4/D4: సముద్రపు సూరిభాయ్
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
R5/D5: సముద్రపు రవిబాబు
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
R6/D6: సముద్రపు వల్లి
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
రెస్పాండెంట్లు 3 నుండి 6 గురి నివాసం
D.No. 59A-3-3 Flat no.14,
P&T New Colony,No.2
Near LEPL INOX,
Polytechnic College, Vijayawada Urban,
VJ Polytechnic, Krishna District, A.P.state.

పై నెంబర్ పిటిషన్ లోని పిటిషనరు/ వాది సముద్రపు ప్రభాకర్ (1 ప్రతివాది) చనిపోతే ఆయన వారసులుగా మిమ్ములను చేర్చగోరుచూ వారసుల పిటిషన్ (LRs petition) దాఖలు చేయుటలో జరిగిన 150 రోజుల ఆలస్యంను మన్నించగోరుచూ పిటిషన్ ను దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో మీరు పై కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెలుపుటకు వాయిదా తేదీ : 21-10-2024న ఉన్నది.మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30ని.లకు మీరు స్వయంగా గాని లేదా మీవకీలు గారి ద్వారా గాని పైకోర్టులో హాజరై, మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీపరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 03-10-2024 ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్,
పిటిషనరు/వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 1152/2023
in
I.A. 537/2019
in
O.S. 337/2019

కొప్పరపు వెంకటేశ్వర్లు ..పిటిషనరు/వాది
వర్సస్
1) సముద్రపు ప్రభాకర్ (చనిపోతే) ఆయన వారసులు ఉంద్రు ప్రమీలాదేవి వగైరాలు
.. రెస్పాండెంట్లు / LRs of late 1st Defendant Proposed 3 to 6 Defendants
2) రవ్వా రాజ్యలక్ష్మి .. 2వ ప్రతివాది

To
R3/D3): ఉంద్రు ప్రమీలా దేవి
భర్త లేట్ సముద్రపు ప్రభాకర్
R4/D4): సముద్రపు సూరిభాయ్ తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
R5/D5): సముద్రపు రవిబాబు
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
R6/D6): సముద్రపు వల్లి
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
రెస్పాండెంట్లు 3 నుండి 6 గురి నివాసం
D.No. 59A-3-3 Flat no.14,
P&T New Colony,No.2
Near LEPL INOX, Polytechnic College,
Vijayawada Urban,VJ Polytechnic,
Krishna District, A.P.state.

పై నెంబర్ పిటిషన్‌లోని పిటిషనరు/ వాది సముద్రపు ప్రభాకర్ (1 ప్రతివాది) చనిపోతే ఆయన వారసులుగా మిమ్ములను చేర్చగోరుచూ వారసుల పిటిషన్ (LRs petition) దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యంను మన్నించగోరుచూ పిటిషన్ ను దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా తేదీ 21-10-2024న ఉన్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం 10:30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో హాజరై, మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 03-10-2024 ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్,
పిటిషనరు/వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 1149/2023
in
O.S. 337/2019

కొప్పరపు వెంకటేశ్వర్లు ..పిటిషనరు/వాది
వర్సస్
1) సముద్రపు ప్రభాకర్ (చనిపోతే) ఆయన వారసులు ఉంద్రు ప్రమీలాదేవి వగైరాలు
.. రెస్పాండెంట్లు / LRs of late 1st Defendant Proposed 3 to 6 Defendants
2) రవ్వా రాజ్యలక్ష్మి ..2వ ప్రతివాది

To
R3/D3): ఉంద్రు ప్రమీలా దేవి
భర్త లేట్ సముద్రపు ప్రభాకర్
R4/D4): సముద్రపు సూరిభాయ్
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
R5/D5): సముద్రపు రవిబాబు
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
R6/D6): సముద్రపు వల్లి
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
రెస్పాండెంట్లు 3 నుండి 6 గురి నివాసం
D.No. 59A-3-3 Flat no.14,
P&T New Colony,No.2
Near LEPL INOX, Polytechnic College,
Vijayawada Urban,
VJ Polytechnic, Krishna District, A.P.state.

పై నెంబర్ పిటిషన్ లోని పిటిషనరు/ వాది సముద్రపు ప్రభాకర్ (1 ప్రతివాది) చనిపోతే ఆయన వారసులుగా మిమ్ములను చేర్చగోరుచూ వారసుల పిటిషన్ (LRs petition) దాఖలు చేయుటలో జరిగిన దావా abatementను setaside కోరుచూ పిటిషన్ ను దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా తేదీ : 21-10-2024న ఉన్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం 10:30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో హాజరై, మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 03-10-2024 ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్,
పిటిషనరు/వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 1150/2023
in
O.S. 337/2019

కొప్పరపు వెంకటేశ్వర్లు ..పిటిషనరు/వాది
వర్సస్
1) సముద్రపు ప్రభాకర్ (చనిపోతే) ఆయన వారసులు ఉంద్రు ప్రమీలాదేవి వగైరాలు
.. రెస్పాండెంట్లు / LRs of late 1st Defendant Proposed 3 to 6 Defendants
2) రవ్వా రాజ్యలక్ష్మి .. 2వ ప్రతివాది

To
R3/D3): ఉంద్రు ప్రమీలా దేవి
భర్త లేట్ సముద్రపు ప్రభాకర్
R4/D4): సముద్రపు సూరిభాయ్
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
R5/D5): సముద్రపు రవిబాబు
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
R6/D6): సముద్రపు వల్లి
తండ్రి లేట్ సముద్రపు ప్రభాకర్
రెస్పాండెంట్లు 3 నుండి 6 గురి నివాసం
D.No. 59A-3-3 Flat no.14,
P&T New Colony,No.2
Near LEPL INOX, Polytechnic
College, Vijayawada Urban,
VJ Polytechnic, Krishna District, A.P.state.

పై నెంబర్ పిటిషన్‌లోని పిటిషనరు/ వాది సముద్రపు ప్రభాకర్ (1 ప్రతివాది) చనిపోతే ఆయన వారసులుగా మిమ్ములను చేర్చగోరుచూ వారసుల పిటిషన్ (LRs petition) దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యంను మన్నించగోరుచూ పిటిషన్ ను దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా తేదీ 21-10-2024న ఉన్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం 10:30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో హాజరై, మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 03-10-2024 ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్,
పిటిషనరు/వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 79/2024

నల్లపాటి వీరాంజనేయులు ... వాది
వర్సెస్
గుర్రం ఉమామహేశ్వరిదేవి ...ప్రతివాది

To
ప్రతివాది
గుర్రం ఉమామహేశ్వరిదేవి,
W/o వెంకటేశ్వరరావు, హిందూ, వయస్సు 45 సంవత్సరాలు R/O D.NO.21-10/3-73A,
సెకండ్ లైన్, శ్రీనగర్ కాలనీ,
సత్యనారాయణపురం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబర్ దావా OS No: 79/2024 లో ప్రతి వాది అయిన నీకు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా పై నెంబరు దావా లో నీ హాజరు నిమిత్తం తేది 25-10-2024 న వాయిదా కలదు .కనుక ఆరోజు ఉదయం 10.30గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై OS No: 79/2024 నీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను లేనియెడల పై నెంబర్ దావానూ నీ పరోక్షములో తీర్మానించేదరు .

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పెండ్యాల శివహరి
షేక్ హిదాయతుల్లా
అడ్వకేట్స్, ఒంగోలు

ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 38/2024
In
OS No : 79/2024

నల్లపాటి వీరాంజనేయులు ... పీటీషనర్ /వాది
వర్సెస్
గుర్రం ఉమామహేశ్వరిదేవి ..రెస్పాండెంట్/ప్రతివాది

To
రెస్పాండెంట్/ ప్రతివాది
గుర్రం ఉమామహేశ్వరి దేవి,
W/o వెంకటేశ్వరరావు హిందూ వయస్సు 45 సంవత్సరాలు R/o D.NO.21-10/3-73A,
సెకండ్ లైన్, శ్రీనగర్ కాలనీ,
సత్యనారాయణపురం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబర్ IA No: 38/2024 In OS No: 79/2024లో ప్రతివాది/ రెస్పాండెంట్ అయిన నీకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరుIA No: 38/2024 In OS No: 79/2024లో నీ హాజరు నిమిత్తం తేది 25.10.2024 న వాయిదా కలదు. కనుక ఆరోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల పైనెంబరు IA 38/2024 IN OS 79/2024 నీపరోక్షములో తీర్మానించేదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పెండ్యాల శివహరి
షేక్ హిదాయతుల్లా
అడ్వకేట్స్, ఒంగోలు

మున్సిపల్ ఉపాధ్యాయుల సత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సుదీర్ఘకాలం నుండి అపరిష్కృతంగానున్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కారం చాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ మచిలీపట్నం నగర శాఖ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సత్యా గ్రహ దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఏ ఉమామహేశ్వరరావు మాట్లా డుతూ రాష్ట్ర విభజన జరిగి సుమారు పది సంవత్సరాలు కావస్తున్నదని, కానీ నేటికీ ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యా యులకు వర్తించే అన్ని సౌకర్యాలు, ఉత్తర్వులు ఇదే విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న మున్సిపల్ టీచర్లకు మాత్రం వర్తించడం లేదన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూల్స్ లో ఇప్పటికీ తగినంత మంది సబ్జెక్ట్ టీచర్లు లేరని. 3,4,5 తరగతులను విలీనం చేశారు తప్ప ఆ తరగతులు బోధించడానికి స్కూల్ అసిస్టెంట్ లను ఇవ్వలేదన్నారు. ప్రమోషన్లు, బదిలీలు కూడా రెగ్యులర్గా జరగడం లేదని ఎప్పుడు నిర్వహిస్తారో తెలియదని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్లకు ఇచ్చినట్లే మున్సిపల్ టీచర్లకు అర్బన్ ఎంఇఓ పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగర శాఖ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సత్యాగ్రహ దీక్షలో జిల్లా అధ్యక్షులు బి.కనకరావు, జిల్లా కార్యదర్శి సి హెచ్ రాజా శ్రీధర్, టి.నాగేశ్వరావు మచిలీ పట్నం నగర కార్యదర్శి ఓ వి .నాగేంద్రరావు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న ఉపాధ్యాయులు

విద్యుత్ చౌర్యంపై కేసు నమోదు

● ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-పెదన : మండల పరిధిలోని సేరి ఉత్తరపల్లి పంచా యతీ సర్పంచ్ బొల్ల విజయ కుమారి భర్త బొల్ల శ్రీనివాసరావుపై కేసు నమోదు అయింది. గత నాలుగేళ్లుగా పంచాయతీకి చెందిన చెరువులు ఆక్రమించుకుని చేపలు, రొయ్యలని సాగు చేయడంతో పాటు విద్యుత్ చౌర్యంలో విద్యుత్ మీటర్ల అవకతవకలు ఉండడంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. ఈ విషయంపై 'చెరువు ఆక్రమణ విద్యుత్ చౌర్యం' అన్న శీర్షికన బుధవారం ప్రజాశక్తి లో వెలువడిన సంగతి పాఠకులకు విధితమే. దీనిపై స్పందించిన విజిలెన్స్ ఎలక్ట్రికల్ సిఐ గంగాభవాని ఆదేశాల మేరకు ఏడి లక్ష్మీనారాయణ తో పాటు ఏఈ షావలి గురువారం దిరిసేవల్లి గ్రామానికి చెందిన పంచాయతీ చెరువులను పరిశీలించారు. వీటిపై విద్యుత్ మీటర్లు ఒకోట అనుమతులు మరోచోట ఉపయోగించడంపై సదరు మీటరు యజమాని శ్రీనివాసరావు పై కేసు నమోదు చేశారు.. అంతేకాకుండా మీటర్ను తొలగించి కార్యాలయాన్ని తరలించారు. పక్కనే ఉన్న మరో మీటరు చెరువుకు బిగించడంతో దానిపై కూడా దానిని కూడా పరిశీలించి కేసు నమోదు చేశారు. అంతేకాకుండా అదే గ్రామంలోని మరో మూడు మీటర్లను పరిశీలించి అధికలోడు వినియోగించడం పై కేసులు నమోదు చేశారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం వేలేరు గ్రామపంచాయతీ పరిధిలోని పోలవరం కాలువలో గుర్తు తెలియని సుమారు 55 సంవత్సరాల వయసు గల వ్యక్తి శవాన్ని గురువారం పోలీసులు గుర్తించారు. వీఆర్వో జోషి సమాచారం మేరకు సదరు శవాన్ని పరిశీలించగా శవం మొత్తం కుళ్ళిపోయి గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉన్నదని తెలిపారు. దానిపై హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఏడిఎల్ జనార్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : కల్లు గీత నూతన విధానం గీత కార్మికుల అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వాకా రామచంద్రరావు అన్నారు. గురువారం ఉయ్యూరు లోని విజ్ఞాన కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గీత కార్మికుల సదస్సు జరిగింది. రామచంద్రరావు మాట్లాడుతూ గీత కార్మిక సంఘం ఫైనాన్స్ కార్పొరేషన్ను పునరుద్ధరం చాలని, గీత కార్మికులకు ఇచ్చే పది లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ఎక్సైజ్ శాఖ ద్వారా ఇప్పించాలని ఆయన కోరారు. కల్లు గీతను ఆధునికరించి నీరా పరిశ్రమను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పామర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పరస శ్రీనివాసరావు జిల్లాలోని గీత కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నూతన బస్సు సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక బస్టాండ్లో నూతనంగా తిరుపతి, హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు, విజయవాడ పల్లె వెలుగు బస్సుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ మాట్లాడుతూ గుడివాడలో అధునాతన బస్టాండ్ నిర్మాణానికి కృషి చేసి, గుడివాడకు తొలి ప్రాధాన్యతను ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఏ.వాణిశ్రీ, విజయవాడ జోన్ ఆర్టీసీ ఈడీ గోపీనాథ్రెడ్డి, గుడివాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ పాల్గొన్నారు.

బస్సులను ప్రారంభిస్తున్న కొనకళ్ల నారాయణరావు

పారిశ్రామికవేత్త సురేష్ కన్నుమూత

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం దాలిపర్రు గ్రామానికి చెందిన టీడీపీ నేత, పారిశ్రామికవేత్త యార్లగడ్డ సురేష్ కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం సాయంత్రం హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు. దాలిపర్రు కు చెందిన యార్లగడ్డ సురేష్ గత కొన్నేళ్లుగా హైదరాబాద్ లో స్థిరపడ్డారు. సురేష్ కు భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు. సురేష్ మతితో చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో టీడీపీ నేతలు, ఆయన స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో వీధిలైట్లు చేయాలని గురువారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకి సిపిఎం నాయకుడు బట్రె లెనిన్ బాబు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధిలైట్లు లేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాత్రి వేళలో రోడ్డు మీదకు రావాలంటే ఇబ్బంది అవుతున్నారు. పాములు సంచరించే పరిస్థితి కనిపి స్తుందన్నారు. వెంటనే వీధిలైట్లు చేయాలని కోరారు.

చిట్టిబాబుకు ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబును ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పరామర్శించారు. గురువారం బుద్ధ ప్రసాద్ చిట్టిబాబు ఇంటి వద్దకు వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని జాగ్రత్తగా ఉండాలని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే తో పాటు గంటసాల కన్నయ్య, ఎలవర్తి ఆది, లుక్క శ్రీనివాసరావు పరామర్శించిన వారిలో ఉన్నారు

8న కౌలు రైతు సదస్సును జయప్రదం చేయండి

మాట్లాడుతున్న కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ఈనెల 8న విజయవాడలో జరిగే సదస్సులో కౌలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు అన్నారు. స్థానిక శ్రామిక భవన్లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదలవల్ల పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని, కౌలురైతు గుర్తింపుకార్డులు లేక రైతులు నష్టపోయారన్నారు. సమస్యల పరిష్కా రానికి ఏర్పాటు చేసిన సదస్సులో పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు పంచకర్ల రంగారావు, కోసూరి శివనాగేంద్రం, నాయకులు బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి కృషి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో గురువారం జిల్లా స్థాయి క్రీడల అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీల ద్వారా మూడు శాతం స్పోర్ట్స్ సెస్ వసూళ్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీని ఆర్థికంగా పటిష్టం చేసేందుకు జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు నగరపాలక సంస్థల నుండి జీవో నెంబర్ 84 ద్వారా 3 శాతం స్పోర్ట్స్ సెస్ వసూల య్యేలా చూడాలని, తద్వారా జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కమిటీ సభ్య- కన్వీనర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కే ఝాన్సీ లక్ష్మి, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ ఏవో సీతారామయ్య పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

అవనిగడ్డ మండలం, అవనిగడ్డ పంచాయతీ శివారు, బందలాయి చెరువు గ్రామానికి చెందిన పర్చూరి రామస్వామి తండ్రి ఉయ్యూరుకు చెందిన ఇంటిస్థలం డాక్యుమెంట్ పోయినది. తెలంగాణా రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా, ఐయితానగర్ పంచాయతీ, కుంట్లూరు గ్రామంలోని ప్లాట్ నెం. 135 నెంబర్ సర్వే నెంబర్ 153, 159, 160 మరియు 161 నెంబర్లలోని 119 చదరపు గజాల స్థలానికి చెందిన డాక్యుమెంట్ నెం. 3601/1999కి చెందిన డాక్యుమెంట్ ఇటీవల బందలాయి చెరువు నుండి అవనిగడ్డకు వస్తుండగా మార్గమధ్యంలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్స్టేషన్లో అప్పగించగలరు. లేదా నా ఫోన్ నెం. 9866783639కి ఫోన్ చేసి తెలుపగలరు.

ఇట్లు
**పర్చూరి రామస్వామి, తండ్రి ఉయ్యూరు,
బందలాయిచెరువు, అవనిగడ్డ.
అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా.**

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా, నా క్లయింట్ రెడ్డిపల్లి సుబ్రమణ్యం తండ్రి ఆర్.దుర్గారావు, నెహ్రూ బొమ్మ సెంటర్, కొత్తపేట, విజయవాడ వారి సూచనల మేరకు దిగువ పేర్కొన్న షెడ్యూలు ఆస్థిని నా క్లయింట్ రెడ్డిపల్లి సుబ్రమణ్యం తండ్రి ఆర్.దుర్గారావు గారు రాజారంగయ్యప్పారావు వీధి, విజయవాడ నందు నివాసం ఉన్న నిర్మలాదేవి భర్త మాలూరి మురళీ కృష్ణ గారి వద్ద కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొన్నారు. సదరు నిర్మలా దేవి గారి ఓరిజినల్ విక్రయ పత్రము నెం.794/2000 ను పోగొట్టుకున్నట్టు మాకు తెలిపారు. దానికి మేము అంగీకరించి, ఈ కొనుగోలు లావాదేవిని నకలు పత్రముతో జరుపదలచాము. కావున, క్రింద పేర్కొన్న షెడ్యూలు ఆస్థి పై ఎటువంటి ఆక్షేపణలు, ఆరోపణలు ఎవరికైనను ఉన్న ఎడల ఈ ప్రకటన ప్రచురించిన తేది మొదలు ఏడు (7) దినముల లోపల క్రింద తెలిపిన అడ్రస్సుకు తెలియపరచ వలసి నదిగా తెలియజేయడం అయినది.

షెడ్యూలు

కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రారి యిలాకా, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన భవానీపురం ఏరియా లోని లలితా నగర్ లైనులో వున్నటువంటిన్నీ, భవానీ పురం గ్రామం తాలుకు రీ సర్వే నెం.76/4 రు దాఖలా చ॥ గ॥ 94 లులో క్రాసులు క్రింద వదలి మషాయితీ చేయించి సరిహద్దులు నిర్ణయించిన స్థిరాస్థికి హద్దులు:
తూర్పు : సూరాబత్తుల శ్రీరాములు గారి ఆస్తి హద్దు. అ.24-5 లు
దక్షిణం : రీ సర్వే నెం.788 దాఖలా యితరుల తాలూకు ఆస్తి హద్దు. అ.33-5 లు
పడమర: మునిసిపల్ రోడ్డు . అ.24-3 లు
ఉత్తరం: బుడ్డి రాజ్యలక్ష్మిగారి ఆస్తి హద్దు అ.33-7 లు

యీ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 90.5 లు లేక చ॥మీ॥ 75.66ర్లు స్థిరాస్థి నివేశస్థలమున్నూ, సదరు స్థలం లోని ఆర్.సి.సి. డాబా యిల్లున్నూ, సదరు డాబాయింటికి అమర్చియున్న యావత్తుకల్ప వగైరా సామానుతో సహాయున్నూ, లెట్రీన్, బాత్రూం, కరెంటు సర్వీస్ & సెక్యూరిటీ డిపాజిట్టుతో సహా, యావత్తూ యీజ్మెంట్ హక్కులతో సహా.

**కె.సర్వేశ్వరరావు, కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్ నెం.14-482, భగత్‌సింగ్ నగర్,
యన్.టి.ఆర్.బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు,
విజయవాడ,ఫోన్: 9581873334**

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోయినవి

మండలంలో పల్లంపల్లి గ్రామానికి చెందిన కొమ్మినేని రజిని భర్త సూర్యనారాయణ చెందిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోయినవి పల్లంపల్లి గ్రామ రెవెన్యూ లో సర్వే నంబరు 91 నమోదు ఎకరం భూమి గల కంచికచర్ల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు రిజిస్ట్రేషన్ నెంబరు 67/1992 గల నెంబర్ తో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోయినవి దొరికిన వారికి ఈ క్రింది ఫోన్ నెంబరు అడ్రస్ కు తెలపగలరు

**కొమ్మినేని రజిని
పల్లంపల్లి వీరులపాడు మండలం
ఫోన్ నెంబరు 9989771044**

మహారాజశ్రీ కృష్ణాజిల్లా, మచిలీపట్నం అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 42/2023 in O.S. No. 246/2010

Between :
పొన్నూరు జయలక్ష్మి ...D.Hr
మరియు
అడపాల గోవర్ధనరావు, S/o. వెంకట సుబ్బారావు,
R/o.టెంపుల్ కాలనీ, ఈడేపల్లి, మచిలీపట్నం. ...J.Dr

పై నెంబరు E.P. No. 42/2023 in O.S. No. 246/2010 లో J.Dr అయిన మీ హాజరు నిమిత్తం ది. 15-10-2024నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 15-10-2024

మచిలీపట్నం **సోడిశెట్టి బాలాజీరావు**
ది.3-10-2024 **D.Hr తరపు న్యాయవాది
మచిలీపట్నం.**

యాత్రికుల సౌకర్యమే ప్రాధాన్యం : కలెక్టర్

ప్రజాశక్తి-వన్‌టౌన్, విజయవాడ, విజయవాడ అర్బన్
బాలత్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన గురువారం దర్శించుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ యాత్రికుల సౌకర్యమే ప్రాధాన్యంగా ఏర్పాట్లు చేశామన్నారు. అందరిని దేవస్థాన వాహనాల్లోనే అనుమతిస్తున్నామని తెలిపారు. వికలాంగులకు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల వరకు వారిని అనుమతిస్తున్నామని తెలిపారు. విఐపిలకు ఉదయం 8 నుంచి 10 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు అనుమతిస్తున్నామని వివరించారు. సామాన్య యాత్రికులకు అధిక ప్రాధాన్యతనిస్తూ అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశామన్నారు.

అందరి సమన్వయంతో ఏర్పాట్లు : సుజన

పశ్చిమ ఎమ్మెల్యే సత్యనారాయణ (సుజన చౌదరి) శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీరాం సత్యనారాయణ, ఆలయ ఈవో కెఎస్ రామారావు సుజనాకు స్వాగతం పలికారు. వేద పండితులు, ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వీవీఐపీల కోసం ప్రత్యేకమైన సమయాన్ని కేటాయిస్తూ సామాన్యులందరికీ త్వరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు. గతం కంటే భిన్నంగా ఈ ఏడాది ఉత్సవాలను అధికారుల అందరి సమన్వయంతో వైభవంగా నిర్వహిస్తామన్నారు.

దుర్గమ్మకు కిరీటం బహూకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్, విజయవాడ, విజయవాడ అర్బన్
విజయవాడ దుర్గమ్మకు బంగారు కిరీటాన్ని ముంబైకి చెందిన

ప్రముఖ పారిశ్రామికవేత్త సౌరబ్ గౌర్ దేవాలయ అధికారులకు అందజేశారు. ఈ వజ్ర కిరీటాన్ని దుర్గమ్మకు అలంకరించారు. రూ. 2.5 కోట్లతో బంగారం, వజ్రాలతో తయారు చేసి ఈ కిరీటాన్ని అందజేశారు. అలాగే కడప జిల్లాకు చెందిన సి.ఎం.రమేష్ బంగారు ఆభరణాలను కానుకగా అందజేశారు.

ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల సేవలు

ప్రజాశక్తి-వన్‌టౌన్, విజయవాడ, విజయవాడ అర్బన్
దసరా మహోత్సవాలను పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లాకు చెందిన

వివిధ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు 726 మంది మొదటి రోజు వివిధ ప్రాంతాలలో క్యూలైన్లను నియంత్రణ, మంచినీటి సరఫరా, వికలాంగుల సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, భోజనాలు వితరణలో సహాయం మరియు ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ లో సేవలు అందించినట్లు ఎన్టీఆర్ జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. దసరా ఉత్సవాలలో మొదటి రోజు మూడు విడతలుగా డ్యూటీలు వేసినట్లు ఒక్కొక్క బ్యాచ్ కి 250 మందిని కేటాయించినట్లు పోలీసు బందోబస్తు సేవలో ఉత్సాహంగా ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పని చేశారని తెలిపారు. వాలంటీర్లను సైబర్ క్రైమ్ సీఐ జానకి రామయ్య, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాల వ్యాయామ భాగాధిపతి డాక్టర్ యుగంధర్ సమన్వయం చేస్తున్నారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: పెదలంకలో వరద బాధితుల సహాయార్థం ఏపీఎస్ఈబి ఎస్సి, ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్

అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎ.వి.కిరణ్ నాయకత్వంలో ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ టీ నాగరాజు చేతుల మీదుగా 200 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, సుమారు 50 మంది విద్యార్థులకు పాఠశాల సామాగ్రి, పుస్తకాలు, కుర్చీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్లు వెంకట్రావు, పటేటి ప్రసాద్, కేంద్ర కార్యవర్గ సభ్యులు సత్య ప్రసాద్ పాపారావు, కాంతారావు, జెన్కో ప్రెసిడెంట్ వై కళ్యాణ్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ వెంకటరమణ, సిపిడిసిఎల్ రీజనల్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రోన్లతో పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణ

ప్రజాశక్తి-విజయవాడ: పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తూ పారిశుధ్య నిర్వహణ పక్కగా జరగాలని, దసరా మహోత్సవాలకు వచ్చిన యాత్రికులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం సీతమ్మ వారి పాదాలు, వినాయకుడి గుడి, రథం సెంటర్, అమ్మవారి గుడి పైన దసరా ఉత్సవాల ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తూ ఎక్కడైతే వ్యర్థాలు ఎక్కువ ఉన్నాయో అక్కడ త్వరగా శుభ్రపరిచేటట్లు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత తాత్కాలిక మరుగుదొడ్లు, క్లాక్ రూమ్స్, చెప్పుల స్టాండు, త్రాగునీరు ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ యాత్రికులు ఎటువంటి ఇబ్బంది లోటు లేకుండా చూడాలన్నారు.

56 మందితో 'జంబో' ఉత్సవ కమిటీ

ప్రజాశక్తి-వన్‌టౌన్, విజయవాడ, విజయవాడ అర్బన్
శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం దసరా ఉత్సవాల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 56 మందితో కూడిన దుర్గగుడి ఫెస్టివల్ కమిటీని గురువారం నియమించింది. కె.ఎ. వెంకట్రావు, తాటపూడి గణేష్, పోతిన బేసి కంఠేశ్వరుడు, బెవర సాయి సుధాకర్, గుర్రం కొండ, బొబ్బూరి శ్రీరాం, గుత్తా శివ సుబ్రహ్మణ్యం, ఎల్. శ్యామ్‌ప్రసాద్, రమ్య రౌతు, పైలా సురేష్, తిరుపతి అనూష, ఏలూరు సాయి శరత్, సురభి బాలు, కోటేశ్వరరావు, భోగవల్లి శ్రీధర్, అవ్వారు శ్రీనివాసరావు (బుల్లబ్బాయి), దాడి జగన్, ఆదిత్య, బెవర సూర్యనారాయణ, రాంపిళ్ళ శ్రీనివాస్, బి. ధర్మారావు, పి. సరోజ, మాలకొండయ్య, ఎం. శ్రీనివాస యాదవ్, సుంకర కృష్ణ, జి, విజయకుమార్, కోటేశ్వరరావు, డి. నాగేశ్వరరావు (నగేష్), ఎన్. సాయి నాగు, జి. పద్మశేఖర్, సంకే విశ్వనాథం, వివికె నరసింహారావు, కోడెబోయిన స్రవంతి, చింతా నిర్మల, మాకినేని నీరజ, మోటమర్రి బాబా ప్రసాద్, తుమ్మలపల్లి హరికృష్ణ, మల్లిరెడ్డి ప్రభాకర రెడ్డి, గుండపనేని శ్రీనివాసరావు (స్వామి), విశ్వనాథపల్లి పాప, యార్లగడ్డ సతీష్ బాబు, తోట వేణు, దావు నాగరాజు, రామిశెట్టి వెంకట సుధీర్, అలా వెంకట రామారావు, సముద్రాల ప్రసాద్, చలాణి రమణారావు, ఎస్. సత్యనారాయణ (బుజ్జి), పర్వతనేని రత్నశ్రీ, అంబటి కాశీ విశ్వేశ్వరరావు, కమ్మిల నాగరాజేశ్వరీ, పి. విజయ చంద్రమౌళీ, మాదల రమేష్, కె.వి.కోటేశ్వరరావు, జోగ బాలకృష్ణ యాదవ్, బొమ్మదేవర రత్నకుమారిలు నియమితులయ్యారు.

పశ్చిమ తెలుగు తమ్ముళ్లు తీవ్ర ఆగ్రహం?

దుర్గగుడికి దసరా ఉత్సవ కమిటీ నియామకంపై కొంతమంది తెలుగు తమ్ముళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. టిడిపి పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ, తెలుగు యువత గురువారం రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. పశ్చిమ నియోజకవర్గ పరిస్థితిని అధినాయకత్వం దష్టికి తీసుకెళ్లే యోచనలో వున్నారు. ఈ సమాచారం అందుకున్న ఉత్సవ కమిటీ సభ్యులు అయోమయంలో పడినట్లు తెలుస్తోంది. కూటమిలోని మూడు పార్టీలైన టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన వారిని ఫెస్టివల్ కమిటీలో నియమించారు. అయితే పార్టీలో ఎప్పటినుంచో కష్టపడుతున్న తమకు కాదని వేరే వారికి కమిటీలో స్థానం కల్పించటంపై తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ను పశ్చిమ టిడిపి నేతలు కలవనున్నట్లు సమాచారం.

హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యునిగా రాజు

ప్రజాశక్తి-వన్‌టౌన్: బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) మానవ హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యుడిగా భవానీపురం, హెచ్.బీ కాలనీకి చెందిన న్యాయవాది వి.ఎన్. రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అడ్వకేట్ రాజు మాట్లాడుతూ గత సంవత్సరం బీబీఏ హ్యూమన్ రైట్స్ కమిటీలో కో- కన్వీనర్‌గా కూడా పని చేసినట్లు, రెండవ సారి తనకు ఈ అవకాశం రావడం ఆనందదాయకమన్నారు. ఎక్కడైనా సరే మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా తనవంతు కృషి చేస్తానని గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. తన మీద నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన బీబీఏ ప్రెసిడెంట్ కొత్త చంద్రమౌళి, జనరల్ సెక్రటరీ అరిగల శివరామ ప్రసాద్, కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎంపిడిఒగా నితిన్ బాధ్యతలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.నితిన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. బాపట్ల జిల్లా మార్టూరు నుండి నితిన్ జగ్గయ్యపేట వచ్చారు. ఇప్పటి వరకు ఎంపిడిఒగా ఉన్న రమేష్ బాబు గుంటూరు జిల్లా వట్టిచెరుకూరుకు బదిలీ అయ్యారు.

ఉచిత ఇసుక అమలు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్
ఇసుకను పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని, నిర్మాణ కార్మికులకు వెసులుబాటు కల్పించాలని కోరుతూ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పటమట సిఐటియు కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా సిపిఎం నాయకులు పుప్పాల కృష్ణ, సిఐటియు నగర నాయకులు విబి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుకను హామీని వెంటనే అమలు చేసి నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలన్నారు. ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని కోరుతూ శుక్రవారం మండల విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సనక వేణుగోపాలకృష్ణ, సురేష్, కరీముల్లా, ఒడుగు రాంబాబు, మల్లికార్జున, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల దసరా ఉత్సవాలు ప్రారంభం

సుజనాచౌదరికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంతో యాత్రికులకు దర్శనమిచ్చారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనాచౌదరి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. దేవస్థానం పాలకమండలి సభ్యులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా రోజుల్లో పలువురు ప్రముఖులు అమ్మవారి దర్శనానికి రానున్నట్లు చెప్పారు. అమ్మవారి కలశ స్థాపన కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా)- సత్యవతి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు మజ్జి ఈశ్వరరావు, పనుకు రమ, తమ్మిన సూర్యకుమారి, బెవర సాయి సుధాకర్, కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, గూడేల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల:** కంచికచర్ల పోలీసు స్టేషన్‌లో దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంచికచర్ల పశువుల హాస్పిటల్ బజార్, వాటర్ ప్లాంట్ వద్ద, వసంత కాలనీ కమ్యూనిటి హాల్ వద్ద, మేదర బజార్ లో, ఫైర్ స్టేషన్ బజారులో, హనుమాన్ పేటలో అమ్మవారి విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో రజిత కవచలంకారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు అందుకున్నారు. శివసాయి క్షేత్రంలో, పాత శివాలయంలో, మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. **నందిగామ:** అంబారుపేట గ్రామంలో సత్యమ్మ అమ్మవారి ఆలయంలో ఈవో గెల్లి హరి గోపీనాథ్ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక శ్యామలాంబ దేవి అమ్మవారికి రజిత కవచ అలంకరణ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరంలో, మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. నెహ్రూ నగర్ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ చైర్మన్ నకరికంటి విశ్వేశ్వరరావు, కోశాధికారి గద్దె మసూదన్ రావు, సభ్యులు కేదార్నాథ్ శర్మ, రాటకొండ రాధాకృష్ణ, కొమరగిరి వాచస్పతి పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** చిల్లకల్లు స్థానిక సదాశివ బ్రమేంద్ర స్వామి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ రామానందాసరస్వతి స్వామి వారి అధ్వర్యంలో దసరా మహొత్సవాలకు వేదపండితులు శ్రీకారం చుట్టారు. ప్రత్యేక పూజలతో దసరా ఉత్సవాలను ప్రారంభించినట్లు ఆశ్రమ ప్రతినిధి రాజ్యలక్ష్మి, బసవరావు, కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం

- కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విశాఖ స్టీల్ ఫ్లాంట్ ప్రైవేటీకరణను నిలిపివేయకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు హెచ్చరించారు. విశాఖ స్టీల్ ఫ్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రైతు ,కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం స్థానిక కోనేరు సెంటర్‌లో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేంద్రంతో మాట్లాడి ప్రైవేటీకరణ చర్యలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.4300 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించటం దుర్మార్గమైన చర్య అన్నారు, బిజెపి ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి, బడా కార్పొరేట్ లకు కట్టబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. కార్మికుల తిరుగుబాటు ఫలితంగా శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని మరల పాస్ లు జారీ చేశారన్నారు. ప్రైవేటీకరణకు ప్రభుత్వం తీసుకునే ఏటువంటి చర్యనైనా కార్మిక, కర్షక వర్గం తిప్పికొడతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షల్లో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి నాగేశ్వరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల

మాట్లాడుతున్న ఎం. హరిబాబు

రంగారావు, ఉపాధ్యక్షులు శీలం నారాయణ, నాగేంద్రం. సిహెచ్., , సిఐటియు జిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం,ఏఐటీయూసీ జిల్లా నాయకులు టి. తాతయ్య, ఓ ఎల్ రావు తదితరులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ఎంఎల్ఎ వెనిగండ్ల రాము

కొండాలమ్మ దేవస్థానంలో ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కొండాలమ్మ దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొండాలమ్మ వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహొత్సవాల్లో రాము గురువారం పాల్గొన్నారు. తొలుత ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు దేవదాయ శాఖ అధికారులు.వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మేళతాళాల మధ్య అమ్మవారి పట్టు వస్త్రాలను శిరస్సుపై ఉంచుకునీ ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఎమ్మెల్యే రాము శ్రీదేవి శరన్నవరాత్ర మహొత్సవాల కలశ స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు నాయకులు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, అట్లూరి శ్రీరామ చంద్ర ప్రసాద్, వెనిగళ్ళ నాగేశ్వరావు, పొట్లూరి రవి, వల్లభనేని వెంకట్రావు, కొలా రాధాకష్ణ, భక్తులు పాల్గొన్నారు.

బాలాత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనం

కొండాలమ్మ అమ్మవారు గురువారం శ్రీ బాలా త్రిపుర సుందరి గా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అలాగే గుడ్లవల్లేరు ఎస్సై సత్యనారాయణ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దళితులపై దాడులు అమానుషం : కెవిపిఎస్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటినా దేశంలో దళితులపై కులవివక్ష , అసమానతలు, అంటరానితనం, దాడులు, హత్యలు, అత్యాచారాలు నిత్యం కొనసాగుతూనే ఉన్నాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజేష్ అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం స్థానిక రాజుపేటలో కెవిపిఎస్ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ భారతదేశంలోనే ఉందన్నారు. తోటి మనిషిని మనిషిగా చూడని అత్యంత హీనమైన దుర్మార్గమైన సంస్కృతి నేటికి మన దేశంలో కొనసాగు తుందన్నారు. 1998లో ఆత్మ గౌరవం, సమానత్వం.. కులనిర్మూలన పోరాట లక్ష్యాలతో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడి దళితుల పక్షాన నికరంగ నిలబడి రాజీలేని పోరాటాలు చేసి ఏకసభ్య కమిషన్, జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులు, స్మశానాల సమస్య పరిష్కారం కోసం జివో 1235, దళిత గిరిజన ప్రాంతాల అభివద్ధి కి నిధులు కేటాయించాలని సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించటం జరిగిందని గుర్తు చేశారు .దళితులపై జరుగుతున్న దాడులపై , వివక్ష రూపాలను

జెండా ఎగురవేస్తున్న కెవిపిఎస్ నాయకులు

అంతమెందించటానికి ఐక్య పోరాటాల ద్వారా కృషి చేస్తుందన్నారు. ఇప్పటికీ జిల్లాలో కనీసం శ్మశాన భూమిలేని దుస్థితి జిల్లాలో అనేక గ్రామాల్లో కెవిపిఎస్ సర్వేలో బయటపడిందని, రోడ్ల పక్కన కాలువ గట్ల పక్కన ఖననం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొడాలి శర్మ, జిల్లా కమిటీ సభ్యులు బుర్రె రాజు, పట్టణ కమిటీ సభ్యులు రమేష్ , బాబురావు, సిఐటియు జిల్లా నాయకులు . ఎం. పోలి నాయుడు, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు యునస్ తదితరులు పాల్గొన్నారు

ప్రమాదకరంగా ఎంఆర్‌సి భవనం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న మండల వనరుల కేంద్రం -ఎంఆర్‌సి భవనం శిధిలావస్థకి చేరి ప్రమాదకరంగా మారింది. భవనం శిధిలావస్థకు చేరుకోవటంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. భవనం స్లాబు పెచ్చులూడి పడుతుండటంతో భయాందోళనగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. హాస్పిటల్ వద్దకు వచ్చే రోగులు కొందరు తెలియక భవన ప్రాంగణం వద్ద కూర్చుంటున్నారని ఏదయినా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నిస్తున్నారు. సదరు అధికారులు శిదిలమైన భవనం తొలగించి ప్రజలకు ఎలాంటి

ప్రమాదం కలుగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రైతు బజార్లో పేరుకుపోయిన వ్యర్థాలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం రైతుబజార్లో కూరగాయల వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఆవరణలో పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగాయి. పరిశుభ్రత కనిపించడం లేదు. అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. రోజు రైతు బజారుకు కూరగాయల కోసం వందలాదిమంది వస్తుంటారు.వీరికి సరైన వసతులు లేవు. షాపుల నిర్వాహకులు మిగిలిన కూరగాయలను దుకాణాల ఎదుట పారవేయడంతో అవి కుళ్ళిపోయి దుర్వాసన వస్తున్నాయి. ఈ సమస్యను అధికారులు పట్టించుకోని కారణంగా ప్రజల ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజల కోరుతున్నారు.

పేరుకుపోయిన వ్యర్థాలు

ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు

కెయులో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : స్థానిక కృష్ణా యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలికే వేడుక ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం బసవేశ్వర రావు, ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ విజయ్ కుమారి, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొ న్నారు. తదుపరి విద్యార్థుల కేరింతలతో ఆటపాటలతో గ్రూప్ డాన్స్‌ల కోలా హలంతో ఆడిటోరియం సందడిగా మారింది.

ముడ ఇన్చార్జి విసిగా గీతాంజలి శర్మ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ -ముడ ఇన్చార్జ్ వైస్ చైర్మన్ గా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ముడలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న రవిశంకర్ ఇంఛార్జి విసిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

రేపు ఎంబిఎ, ఎంసిఎ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, నూజివీడు డా ఎంఆర్ అప్పారావు కాలేజీ ఆఫ్ పిజి స్టడీస్ లలో ఖాళీగా ఉన్న ఎంబిఎ, ఎంసీఏ సీట్లు భర్తీకి ఈ నెల 5 వ తేదీన స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా. ఎల్ సుశీల ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణం పరిపాలనా భవనం లోని రూం నెం. 115 వద్ద ఉదయం 10 గంటల నుండి 12 గంటల మధ్యలో రిపోర్ట్ చేసిన వారికి అడ్మిషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్పాట్ అడ్మిషన్ కు హాజరు అయ్యే విద్యార్థులు స్పాట్ రిజిస్ట్రేషన్ ఫీజు 1000 చెల్లించాల్సి ఉంటుంది. ఎపిఐసిఇటీ 2024 ర్యాంక్ కార్డు తో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించాలని, సీటు పొందిన వారు వెంటనే ప్రిన్సిపాల్ కార్యాలయంలో నిర్ణీత ఫీజు చెల్లించి అడ్మిషన్ ను దవీకరించుకోవలసి వుంటుందన్నారు. మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయింపు వుంటుందని, స్పాట్ అడ్మిషన్ ద్వారా సీటు పొందిన వారికి విద్యా దీవెన, వసతి దీవెన పథకం వర్తించదని పేర్కొన్నారు. ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్సైట్ www.kru.ac.in ను సందర్శించి తెలుసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం doakru@gmail.comకి మెయిల్‌లో సంప్రదించవచ్చు అని తెలిపారు.

శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్‌లో ఉన్న శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహొత్సవాలల్లో భాగంగా గురువారం అమ్మవారు బాలత్రిపురసుందరీ దేవి అవతా రంలో దర్శనమి చ్చారు. దేవస్థానంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యనిర్వ హణాధికారి గోపాలరావు నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. అమ్మవారు బాల త్రిపురసుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎంఎల్ఎ రాము

ప్రజాశక్తి మోపిదేవి : మండల పరిధిలోని పెద్దకెళ్లేపల్లి గ్రామంలో ఉన్న దుర్గా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం దేవీశరన్నవరాత్రి మహొత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.. మొదటి రోజున విశేష పుష్ప అలంకరణలో శ్రీ దుర్గా, శ్రీ పార్వతి అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయములు ఉప కమిషనరు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆదేశాల మేరకు అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** ఘంటసాల మండలం శ్రీకాకుళంలో ఉన్న శ్రీముదిరాజుల రామా లయం వారి 37వ వార్షికోత్సవ శ్రీ దుర్గా భవాని శరన్నవరాత్రి మహొత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గురువారం నుంచి 12వ తారీకు వరకు ముదిరాజుల రామాలయం ప్రాంగణంలో శ్రీ దుర్గాభవానీ శరన్నవరాత్రి మహొత్సవాలు నిర్వహిస్తామన్నారు. మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఇటీవల వచ్చిన వరదల్లో తీవ్ర నష్టం వాటిల్లిన పాలేరు పరివాహక ప్రాంత గ్రామాల రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రెడ్యానాయక తండా, బూదవాడ గ్రామాల్లో గురువారం సిపిఎం బృందం రైతులతో కలిసి నష్టపోయిన పంటలను, కోతకు గురైన భూమిని పరిశీలించింది. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ పాలేరు వరద తాకిడికి కొండలు, గుట్టలు కొట్టుకు వచ్చి పొలాలన్నీ రాళ్లు నిండిపోవడంతో ఆ ప్రాంతంలో వరి పంట ఉందనే జాడ లేకుండా పోయిందన్నారు. రెడ్యానాయక్ తండ వద్ద గల వంతెన వద్ద గల రోడ్డు కిలోమీటర్ మేర కొట్టుకుపోయిందని, కోతకు గురైన భూమిని సామాన్య రైతులు బాగు చేసుకునే పరిస్థితి లేదన్నారు. 2,500 జనాభా గల రెడ్యా నాయక్ తండా గ్రామంలో ఇంత నష్టం జరిగినప్పటికీ కనీసం ఎస్సి కమిషన్‌గానీ, అధికారులు గానీ ఆ గ్రామాలను సందర్శించకపోవడం దారుణమన్నారు. వరద నీరు 15 నుండి 20 అడుగుల మేర రావడంతో ఆ ప్రాంతమంతా అల్లకల్లోలం అయిందన్నారు. గత వందేళ్లుగా ఈ ప్రాంతంలో అటువంటి వరదలు రాలేదని, రాష్ట్ర మంత్రులు, అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయా గ్రామాలను పునర్నిర్మించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. పంట పొలాల్లో కరెంటు మోటార్లు పైపులు సైతం వరద నీటిలో కొట్టుకొని పోయాయని దీంతో ఆయా రైతులకు లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని తక్షణమే వారికి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కెహెచ్ శ్రీనివాస్, సిపిఎం నాయకులు రావెళ్ల శేషు, దాసరి నాగేశ్వరరావు, బాలు నాయక్, కె లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్‌మియా, ఎస్ రామనాథం, భాస్కర్, రైతులు పాపయ్య, భూక్య నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, చిరంజీవి, బద్దు, బాలు తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో ఉన్న రాళ్లను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

వరద బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-నందిగామ: ఇటీవల వచ్చిన వరదల వల్ల నందిగామలో ముంపుకు గురైన ఇళ్ల బాధితులకు సింగ్ నగర్ తరహా నష్టపరిహారం

అందించాలని సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండ్ చేశారు. వరద బాధితులకు నష్టపరిహారం అందించాలని సిపిఎం నందిగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నందిగామ తాసిల్దార్ సురేష్‌కు వరద బాధితులు గురువారం అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ నందిగామ పట్టణం ఒకటో వార్డ్ మార్కెట్ యార్డ్ వెనక పక్కన ఇటీవల కాలంలో వచ్చిన వరదల వల్ల సుమారు 50 ఇళ్లు నీట మునిగాయన్నారు. వారికి ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎటువంటి నష్టపరిహారం అందించలేదన్నారు. మంచినీరు అందక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రోడ్లు మొత్తం పాడైపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉందన్నారు. ప్రభుత్వం అందరికీ సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరద బాధితులు పరసా సుబ్రహ్మణ్యం, గోనెల వెంకట్రావు, కాసర్ల కోటేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం ఎంపిడిఓగా సునీతశర్మ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా సునీత శర్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. పెనమలూరు ఎంపీడీవోగా

పనిచేసిన సునీత శర్మ ఇబ్రహీంపట్నం బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఎంపిడిఓగా పని చేసిన బీవీ రామకృష్ణ నాయక్ జి.కొండూరుకు బదిలీ అయ్యారు. నూతనంగా నియమితులైన సునీతశర్మ మైలవరం సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదును గొల్లపూడిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

న్యాయ విధులు బహిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: చట్టాల్లో మార్పులను నిరసిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో

న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చర్యలు న్యాయవాదులను కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బత్తుల వెంకటరామయ్య, కరణం నరసింహరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, ఎం కష్టయ్య, ఎం ఆంజనేయులు, కె శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్, జి శ్రీనివాస గౌడ్, పూల నాగరాజు, డి హనుమంతరావు, దాసరి నాగేశ్వరావు, కరిసే రత్న బాబు, శ్రీధర్, అశోక్, శ్రీనివాసవి, శేషకుమారి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-నందిగామ: అంబారుపేట గ్రామంలో వేంచేసిన శ్రీ సత్యమ్మఅమ్మ వారి ఆలయం దసరా ఉత్సవ కమిటీ సభ్యులు

గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా మాంచాల మాధవరావు, చుండు శ్రీనివాసరావు, దర్శ వెంకటేశ్వర్లు, కావేటి వీరమ్మ, తొండవు పార్వతి, సామినేని సత్యనారాయణ, బెల్లంకొండ కాంతారావు, కొత్త మాసు రాజారావు, బెల్లంకొండ అమరయ్య నియమితులయ్యారు. ఆలయ ఈవో జెల్లి హరి గోపీనాథ్ సత్యమ్మ అమ్మవారి ఆలయంలో ఉత్సవ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

బాదంతో పోషక విలువలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బాదం పప్పులో పోషక విలువలు ఉంటాయని ప్రతి ఒక్కరూ ఆహారంలో బాదం వాడాలని మాక్స్ హెల్త్ కేర్ నిపుణులు రీతికా సమద్దర్ అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో ఆహారం పోషకవిలువలు అనే అంశంపై అవగాహనా సదస్సు గురువారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి తాజా పండ్లు, కూరగాయలు, బాదం వంటి గింజలు వాడటం వలన చక్కని ఆరోగ్యం ఉంటుందని అన్నారు. బాదం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన ప్రకాశవంతమైన చర్మం ప్రోత్సహిస్తుంది అన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: వరద బాధితులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రౌండ్ టేబుల్ ఇండియా అందిస్తున్న సేవలు అభినందనీయమని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు. ఊర్మిళానగర్‌లోని హెచ్‌బి ఫంక్షన్ హాల్‌లో రౌండ్ టేబుల్ ఇండియా, ఎస్‌బిఐ కార్డ్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. శాసనసభ్యులు సుజనా హాజరై బాధితులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ తోటి వారికి సాయపడాలనే మంచి మనసుతో వరద బాధితుల సహాయార్థం రూ. 0 లక్షల వ్యయంతో సుమారు 3,600 మందికి నిత్యావసర కిట్లను అందించిన స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమన్నారు. టిడిపి సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా చైర్మన్ మక్సూద్ అహ్మద్, వైస్ చైర్మన్ యెక్కల కౌశిక్, శ్రీకర్, నాదెళ్ల ఆదిత్య, మణ్వార్ సేఠి, అశ్విన్, సమీక్షసేఠి, వినీల, అమూల్య, కాట్రగడ్డ మోహన్, సంపత్ కుమార్, శ్రీకాంత్, అడ్డూరి శ్రీరామ్, మొరబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ ఆర్‌డిఓగా బాలకృష్ణ బాధ్యతలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ డివిజన్ నూతన ఆర్డీవో కె.బాలకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిఎంఆర్ ఎఫ్ సంస్థ పనిచేసి ఇటీవల బదిలీలలో భాగంగా నందిగామ ఆర్డీవో కార్యాలయానికి బదిలీపై వచ్చారు.

పూర్వపు ఆర్డీవో జిఏడి సెక్రటేరియట్ రిపోర్ట్ చేసి ఉన్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న బాలకృష్ణకు అధికారులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

జానకీరామయ్యకు నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కాకతీయ సేవా సమితి మాజీ అధ్యక్షులు, చింతామణి అభయాంజనేయ స్వామి కమిటీ గౌరవ సలహాదారులు మక్కపాటి జానకీరామయ్య మంగళవారం మృతిచెందారు. గురువారం జగ్గయ్యపేటలోని

ఆయన స్వగృహంలో మృతదేహాన్ని టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్, కాకతీయ సేవా సమితి అధ్యక్షులు ఇంటూరి రంగయ్య, ప్రధాన కార్యదర్శి సూరపనేని సుబ్బారావు సందర్శించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది స్టాలిన్, జగ్గయ్యపేట మున్సిపాలిటీ విశ్రాంత ఉద్యోగి ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: మాగల్లు గ్రామంలోని కేకే వృద్ధాశ్రమంలో గాంధీ జయంతి పురస్కరించుకొని వృద్ధులకు నూతన వస్త్రాలను టిడిపి మైనార్టీ నాయకుడు గొల్లపూడి ఇబ్రహీం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఇబ్రహీం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు షేక్ కరిముల్లా డాక్టర్ పాల్, ఖాదర్ బాబా, ఇమ్రాన్ భాష, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పంట తెగుళ్లపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి, తక్కెళ్ళపాడు గ్రామాల్లో గురువారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి వరి పొలంలో వచ్చే పురుగులు, తెగుళ్ల గురించి రైతులకు వివరించారు. ప్రస్తుతం వరి పైరుకు వచ్చే దోమ నివారణకు వేప నూనె పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు రాజశేఖర్, శివప్రసాద్, పశువుల వైద్యులు మురళి, ఆర్ఎస్కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. **తిరువూరు:** పత్తి పూత, పిందె దశలో ఉన్నందున గులాబీ రంగు కాయ తొలుచు పురుగు నివారణకు

సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తిరువూరు మండల వ్యవసాయ అధికారిణి పి. పద్మ రైతులకు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎర్రమాడు గ్రామంలో ఆమె ప్రతి పంటను ఆశించు గులాబి రంగు కాయ తొలుచు పురుగు సమగ్ర నివారణకు తీసుకోవలసిన యాజమాన్యం పద్ధతులు, ఆర్థిక నష్ట పరిమితి స్థాయిని గుర్తించే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్రా మాధవి, వ్యవసాయ సహాయకులు శివపార్వతి పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరులో గురువారం టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శావల దేవదత్తు మాట్లాడుతూ నియోజక వర్గంలోని నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

ఆటోమేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులకు డిజిటల్ టెక్నాలజీస్ ఫర్ ఇండస్ట్రీస్ ఆటోమేషన్ అనే అంశంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కే మురళీకృష్ణ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ వినని కొత్త జాబ్ రోల్స్ అందుబాటులోకి వచ్చాయని ఉద్యోగం సాధించాలంటే చదువుతో పాటు అదనపు నైపుణ్యాలు ముఖ్యమని అన్నారు. ఎంఎస్ఎంఈ టెక్నాలజీస్ సెంటర్ ఆధ్వర్యంలో నైపుణ్యతను పెంపొందించడానికి రోబోటిక్స్, అడ్వాన్స్ రోబోటిక్ కంట్రోల్, అడ్వాన్స్ డేటా సైన్స్ క్లస్టర్, ద్వారా ట్రైనింగ్ ఇస్తున్నామన్నారు. వివిధ రకాల సర్టిఫికెట్ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు, డీన్ ఇండస్ట్రీ రిలేషన్స్ వి సూర్యనారాయణ, డాక్టర్ ఎస్ పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి మెగా ఫుడ్ బిజినెస్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: క్రియేటర్స్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4, 5, 6 తేదీల్లో మెగా ఫుడ్ బిజినెస్ ఎక్స్‌పో నిర్వహించనున్నామని ఆంధ్రప్రదేశ్ హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.వి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్ఎస్ కన్వెన్షన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్స్‌పో ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టి.జి.భరత్, పలువురు ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. 100 స్టాల్లు ఏర్పాటు చేస్తున్నారని, ఫుడ్ ఇండస్ట్రీకి సంబంధించిన అనేక విభాగాల స్టాల్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. క్రియేటర్స్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ వారు గతంలో రాజమండ్రిలో పలు ఎక్స్‌పోలను విజయవంతంగా నిర్వహించారన్నారు. ఏపీ హోటల్స్ అసోసియేషన్ విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ హోమ్ కిచెన్స్, హోటళ్ళు, రెస్టారెంట్లకు సంబంధించి అన్ని రకాల ఆధునిక

పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఎక్స్‌పోకు బాలాజీ స్వీట్స్ మెయిన్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఏపీ హోటల్స్ అసోసియేషన్ విజయవాడ చాప్టర్ ట్రెజరర్ మల్లికార్జునరావు, క్రియేటర్స్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ చుండూరు ఉమామహేశ్వరరావు, రేణుకా శ్రీదేవి పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి : వరద బాధితులకు నియోజకవర్గ విద్యా కుటుంబం సహాయం అపూర్వమని అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆముదార్లంకలో 380 వరద బాధిత కుటుంబాలకు నియోజకవర్గ విద్యా కుటుంబం ఆధ్వర్యంలో వరద బాధితులకు వంట పాత్రలు, కుక్కర్లు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదల సమయంలో నియోజక వర్గంలోని కష్ణానది లంక, ద్వీప గ్రామాల్లో సర్వస్వం కోల్పోయిన 2,600ల వరద బాధిత కుటుంబాలకు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించటం ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడకుదుటి ఆదిలక్ష్మి, సీఐ కే.ఈశ్వరరావు, ఆర్ఐ కష్ణమోహన్, ఎంఈఓలు టీవీఎం రాందాస్, జీ.ఎన్.బీ.గోపాల్, పీ.వెంకటేశ్వరరావు, వీ.శ్రీనివాసరావు, డెమోక్రటిక్ పీఆర్టీ యూ జిల్లా అధ్యక్షులు జీవీఎస్ పెరుమాళ్ళు, ఉపాధ్యాయ సంఘం నాయకులు దేవరపల్లి సురేష్, పంచాయతీ కార్యదర్శి, వీఆర్ఓ, సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు దుస్తులు పంపిణీ

చల్లపల్లి కి చెందిన సోలాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు రెవ రెండ్.పెరిక దేవదానం ఆధ్వర్యంలో ఘంటసాల మండలంలోని లంకపల్లి, చల్లపల్లి మండలం పాగోలోని గ్రామాల141 మందికి దుప్పట్లు, లుంగీలు, టవల్స్, చీరలు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్. మోజెస్, టి విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

వంటపాత్రలు అందిస్తున్న ఎంఎల్ఏ బుద్ధప్రసాద్

బందరు పోర్టు పనులు వేగవంతం : మంత్రి కొల్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : డిసెంబర్ 2025 నాటికి పనులు పూర్తి చేసి బందరు పోర్టు ప్రారంభిం చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రి గురువారం తమ నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మచిలీ పట్నంలో బుధవారం పర్యటించి పోర్టు పనులు వేగవంతం చేయడానికి ఆదేశాలు ఇచ్చారన్నారు. చారిత్రక ప్రాధాన్యత గల మచిలీపట్నాన్ని పట్టిపీడిస్తున్న చెత్త సమస్య పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అవసరమైన అంచనాలు రూపొందించినట్లు మంత్రి తెలిపారు. ప్రతిరోజు 100 టన్నుల చెత్త వస్తుందని, దీనిని రోజువారి డిస్పోస్ చేయడానికి కోన రోడ్డులో 13.5 ఎకరాలు గుర్తించినట్లు, సుమారు 12 కోట్లతో చెత్త సేకరించడంతో పాటు, చెత్తను సెగ్రేట్ చేసి క్లియర్ చేయడానికి సుమారు 3 కోట్లతో ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే నగరంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చేపట్టిన పనులు కొనసాగించడంతోపాటు, ఎత్తిపోతల ద్వారా వర్షపు నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేస్తున్నట్లు తద్వారా ముంపు నివారణకు కషి చేస్తున్నట్లు తెలిపారు.

బందరు సుందరీకరణపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నగర సుందరీకరణకు ప్రణాళిక బద్ధమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్లో మునిసిపల్ అధికారులు, ముడా అధికారులతో కలిసి మచిలీపట్నం అభివద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముడా పరిధిలోని పోర్టు డంప్యార్డు లేఔట్లు ఉన్న రేఖా చిత్రపటాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి డివైడర్లపై వివిధ కళాకతులతో రంగులను వేయించేందుకు టెండర్లను పిలవాలన్నారు. అంతేకాకుండా వివిధ ప్రదేశాల్లో ఉన్న లలిత కళల (ఫైన్ ఆర్ట్స్) కళాశాల విద్యార్థులను పిలిపించి వారి చేత రహదారి డివైడర్లపై వివిధ రకాల కళాకతులను ఆకట్టుకునే విధంగా రంగులు వేయుట కు కషి చేయాలన్నారు. ఇందుకోసం ముందుగా రంగులు వేసే స్థలాలను గుర్తించాలన్నారు. ఒక ప్రణాళిక రూపొందించి ఆ ప్రకారం అమలు చేయాలన్నారు. అలాగే కొన్ని ముఖ్యమైన ప్రదేశాల్లో వాహనాల వ్యర్థ పరికరాలు సామాగ్రితో కూడా విజయవాడలో మాదిరిగా కళాకతులు రూపొందించి ఏర్పాటు చేయాలన్నారు ప్రస్తుతం నగరంలో ఆంధ్ర జాతీయ కళాశాల సమీపంలో చల్లపల్లి మార్గంలో ఉన్న డంపింగ్ యార్డ్ లో పర్యావరణ నివేదిక ప్రకారం ఉన్న లక్ష టన్నుల చెత్తాచెదారాలను తొలగించి శుభ్రం చేయుటకు స్వర్ణాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కు, మున్సిపల్ పరిపాలన కమిషనర్ కు లేఖలు రాసి అనుమతులు నిధులు మంజూరయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ముడా డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, మునిసిపల్ ఈ ఈ లు భూషణం, శ్రీకాంత్ పాల్గొన్నారు .

కోలాట పోటీ ప్రదర్శనలు ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రాచీన సంప్రదాయాలు ప్రోత్సహించడం అభినందనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఘంటసాల మండలం చిట్టూర్పులోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద దేవీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం కష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో తాళం భజన, మురళీ కోలాటం పోటీ ప్రదర్శనలు అక్టోబర్ 3 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనుండగా, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గీతాకృష్ణ మహిళ భజన సమాజం (భద్రిరాజుపాలెం) భక్త సమాజం సభ్యులు తాళం భజన నిర్వహించగా బుద్ధ ప్రసాద్ ఆసక్తిగా తిలకించారు అనంతరం బందా సభ్యులను అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, టిడిపి సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, పిఏసీఎస్ మాజీ అధ్యక్షులు బండి పరాత్పరరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పరిసె చలపతి, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, దోనేపూడి బుజ్జి, సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ గుత్తికొండ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

వికలాంగుడికి చేతికర్ర అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు పట్టణానికి చెందిన వికలాంగుడు, టిడిపి కార్యకర్త దాసరి శ్రీనివాసరావుకు చేతి కర్రలను టిడిపి నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ సోషల్ వర్కర్ యలమంచిలి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తిత-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతిని పురస్కరించుకొని చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ డి. రాజలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డి ఉమారాణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో బిఏ తతీయ సంవత్సరం చదువుతున్న డి శ్రీజ ప్రథమ బహుమతి, బీఎస్సీ జనరల్ చదువుతున్న లక్ష్మీ భవాని ద్వితీయ బహుమతి, బిఎస్సి జనరల్ చదువుతున్న ఎం లిఖిత తతీయ బహుమతి సాధించారు. వీరికి ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్ అంకారావు, అర్థశాస్త్ర అధ్యాపకురాలు ఏ వీర కుమారి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అలరిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల మొదటి రోజు గురువారం శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అలంకరణలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాల నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కనకదుర్గానగర్‌లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరిస్తున్నాయి. మొదటిరోజు గురువారం కూచిపూడి, భరతనాట్యం వంటి నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరిస్తున్నాయి. దేవాలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు సాంస్కృతి కోత్సవ కళాకారులను అభినందించారు.

బదిలీ ఉద్యోగులకు సత్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : బదిలీపై వెళుతున్న మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పంచాయతీ అధికారులకు గురువారం ఘనంగా సత్కరించారు. శానిటరి ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన వాణికుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఫణి, సర్వేయర్ జి. కీర్తి, జూనియర్ అసిస్టెంట్ జాహ్నవి, వి.ఆర్.ఓ అనూష, పంచాయతీ కార్యదర్శి సుధారాణిలను పంచాయతీ కార్యాలయం తరఫున కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు పలువురు పుష్పగుచ్ఛాలతో సన్మానించారు.

హైదరాబాదు నుంచి అవనిగడ్డకు ప్రత్యేక బస్సు సర్వీసులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : దసరా పండుగను పురస్కరించుకొని హైదరాబాదు నుండి అవనిగడ్డకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు గురువారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ హైదరాబాదులోని బీహెచ్ఈఎల్ మియాపూర్ కెపిహెచ్బి ఈసీఐఎల్ నుండి అవనిగడ్డకు గురువారం నుండి 11వ తేదీ వరకు పండుగ అనంతరం అవనిగడ్డ నుండి13,14,15 తేదీలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ ఈ ప్రత్యేక బస్సులలో మామూలు చార్జీలు వసూలు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా శుక్రవారం నుండి ప్రసిద్ధ వెంకటేశ్వర స్వామి ఆలయమైన ద్వారకాతిరుమలకు ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈబస్సు అవనిగడ్డలో ఉదయం 5:30 గంటలకు బయలుదేరి పామర్రు, గుడివాడ, ఏలూరు మీదుగా ద్వారకా తిరుమలకు 9 10 గంటలకు చేరి తిరిగి మరల 10 30 గంటలకు ద్వారకా తిరుమల నుండి బయలుదేరి హను మాన్ జంక్షన్, గుడివాడ మీదగా అవనిగడ్డ చేరుతుందని చెప్పారు.

కొత్త ఇసుక రీచ్‌లను గుర్తించండి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజలకు ఇసుకను సమద్ధిగా అందుబాటులో ఉంచేందుకు జిల్లాలో కొత్త ఇసుక రీచ్‌లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మతో కలిసి మైనింగ్, రవాణా, పోలీసు, భూగర్భ జల, పోర్టు తదితర అధికారులతో ఉచిత ఇసుక విధానంపై సమీక్షించారు. అదే సమయంలో ఆయన ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని కష్ణానది పరివాహక ప్రాంతాలలో రీచ్ ల నుంచి ఇసుకను తీసుకువచ్చి బయట నిలువ చేసేందుకు ఎనిమిది స్టాక్ యార్డులను గుర్తించడం జరిగిందన్నారు. స్టాక్ యార్డుకు కనీసం ఇద్దరు చొప్పున షిఫ్ట్ పద్ధతిలో పోలీసు సిబ్బందిని నియమించాలని, వారికి ఇతర బందోబస్తు విధులకు ఇబ్బంది కలగకుండా నియమించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి ప్రసాద్, మైనింగ్ ఏడి కొండారెడ్డి, డిపిఓ జే అరుణ, ఇరిగేషన్ శాఖ ఈఈ కష్ణారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎండి.ఎల్. సిద్ధిక్ పాల్గొన్నారు

గ్రామసభలో సమస్యలపై నిలదీత

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం మెరకనపల్లి గ్రామ పంచాయతీ వద్ద గురువారం గ్రామసభ తూతూమంత్రంగా జరిగింది. గ్రామంలో సరైన ప్రచారం కూడా లేకపోవడంతో గ్రామసభ నామమాత్రంగా జరిగింది. గురువారం జరిగిన గ్రామసభకు పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు కలిపి పది మంది, గ్రామస్థులు కేవలం ఎనిమిది మంది హాజరయ్యారు. కనీసం టాంటాం ప్రచారం కూడా చేయకపోవడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో దోమలు విపరీతంగా పెరిగిపోయిన సమస్యను గత గ్రామ సభలోనే ప్రస్తావించినప్పుడు రెండు రోజుల్లో దోమల మందు చల్లిస్తామని చెప్పిన పంచాయతీ ఈఓ ఇప్పటివరకూ దోమలమందు చల్లకపోవటం గురించి గ్రామ స్థులు ఈ గ్రామసభలో ప్రశ్నించారు. దీనిపై ఈఓ రామకోటేశ్వ రరావు దోమల మందు వెంటనే చల్లిస్తామని ప్రకటించారు. డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేయమని గ్రామస్థులు కోరగా అంచనాలు రూపొందించాలని ఇంజినీరింగ్ అసిస్టెంటుకు సూచించారు.

బ్యాంకు రిటైర్డ్ సిబ్బంది ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ రిటైర్డ్ ఫెడరేషన్ ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయల ఆర్థిఖ సహకారం అందించినట్లు సంస్థ అధ్యక్షులు బి.వి.వి. కొండలరావు, ప్రదాన కార్యదర్శి ఏ.యల్లారావు తెలిపారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రికార్యాలయంలో గురువారం రాష్ట్ర మంత్రి సవిత ద్వారా చెక్‌ను అందచేసినట్లు తెలిపారు. ఇటీవల వదరల కారణంగా ఎంతో మంది ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి తమ వంతు సహకారంగా లక్ష రూపాయలు అందచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు బ్యాంకు రిటైర్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల కోసం యూరా ఇన్నోవేషన్ క్రాప్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : రైతులకు ప్రయోజనకరంగా ఉండేందకు అధిక పంట ఉత్పత్తి అయ్యేందుకు అవలం భించాల్సిన పద్ధతులపై యూరా సంస్థ ఆధ్వర్యంలో ఇన్నోవేటివ్ క్రాప్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్లు సంస్థ రీజనల్ ఇన్‌చార్జి కె.సుదర్శన్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో యూరా ఇన్నోవేషన్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా అధిక ఉత్పత్తి ఏవిధంగా సాధించాలో రైతులకు వ్యవసాయ రంగ నిపుణుల ద్వారా తెలియచేసినట్లు తెలిపారు. వినూత్న వ్యవసాయ పద్ధతులను, స్థిరమైన పద్ధతులను ఏవిధంగా నాణ్యతగా అందించవచ్చునో తెలియచేసినట్లు తెలిపారు.

బాలాత్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

క్యూలైన్ల ద్వారా దర్శనానికి వస్తున్న యాత్రికులు

ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్, విజయవాడ, విజయవాడ అర్బన్

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో దసరా మహోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు స్వపనాభిషేకం అనంతరం ఉదయం తొమ్మిది గంటల నుండి యాత్రికులకు దర్శన అవకాశం కల్పించారు. శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ యాత్రికులకు దర్శనమిచ్చారు. కెనాల్ రోడ్డులోని వినాయకుని గుడి వద్ద నుండి ఏర్పాటు చేసిన మూడు క్యూలైన్ల నుండి యాత్రికులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై తొలి రోజు కన్నుల పండువగా నగరోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ కెఎస్ రామారావు, ఆలయ అర్చకులు, వైదిక కమిటీ సభ్యులు, దేవాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, హోం మంత్రి అనిత, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు దర్శించుకున్నారు.

నేడు శ్రీ గాయత్రీ దేవిగా దుర్గమ్మ

ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలోల రెండో రోజు శుక్రవారం శ్రీ గాయత్రీదేవిగా దుర్గమ్మ యాత్రికులకు దర్శనమిస్తారు. సకల మంత్రాలకీ మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొంది ముక్తా, విద్రుమ, హేమనీల, ధవళ వర్ణాలతో ప్రకాశించుచూ పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన దేవత గాయత్రీదేవి. గాయత్రీ అమ్మవారిని దర్శించటం వల్ల ఆరోగ్యం లభించటమే కాకుండా జ్ఞానము పొందుతారని ప్రతీతి.

దసరా ఉత్సవాల ఏర్పాట్లు పర్యవేక్షణ

ప్రజాశక్తి-వన్‌టౌన్, విజయవాడ, విజయవాడ అర్బన్

దసరా ఉత్సవాల్లో దుర్గమ్మను పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ క్రమంలో నగర పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన , ఇతర అధికారులతో కలిసి మోడల్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నుండి అన్ని సెక్టార్‌లలోని అధికారులను, సిబ్బందిని సి.సి.కెమెరాల ద్వారా మానిటర్ చేస్తూ సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయం చేసుకుంటూ పటిష్ట బందోబస్తు నిర్వహించాలని వారు ఆదేశించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.